క్లుప్తంగా

హౌసింగ్ పనుల తనిఖీ


గోడౌన్‌లో సిమెంట్ స్టాక్‌ను పరిశీలిస్తున్న డీఈ

నింద్ర: మండలంలోని జగనన్న హౌసింగ్ పథకం కింద చేపడుతున్న పనులను, రికార్డులను శనివారం చిత్తూరు డీఈ గురురాజన్ తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో రికార్డులు తనిఖీలు చేశారు. ఇప్పటివరకు జరిగిన ఇళ్ల నిర్మాణాలు, సిమెంట్ పంపిణీ పరిశీలించారు. గోడౌన్‌లలో ఉన్న సిమెంట్ నిల్వలను కూడా తనిఖీలు చేశారు. కార్యక్రమంలో మండల హౌసింగ్ ఏఈ శ్రీధర్‌రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

కూలీల సంఖ్యను పెంచండి


ఉపాధి కూలీలకు అవగాహన కల్పిస్తున్న ఉపాధి సిబ్బంది


శ్రీరంగరాజపురం: ఉపాధిహామీ పనులను ఏపీఓ చంద్రశేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేసి మస్టర్ రికార్డు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి వందరోజులు పని దినాలు కల్పించాలని, కూలీల సంఖ్యను పెంచి, వారి హాజరును ఆన్‌లైన్‌లో పొందుపరచాలన్నారు. ప్రతి కూలికి ఒక పనిదినానికి గరిష్ఠంగా రూ.300 కేటాయించడం జరిగిందన్నారు. కూలీల హాజరులో ఏవైనా అవకతవకలు చేసినట్లు అయితే సంబంధిత అధికారిని విధుల నుంచి తొలగించడం జరుగుతుందన్నారు. అనంతరం మండలంలోని శ్రీరంగరాజపురం, జీఎంఆర్ పురం గ్రామంలో జరుగుతున్నా ఉపాధిహామీ ఫారం, కాలువ పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జేఈ జ్యోతి, టీఏ నౌషాద్, రేఖ, బాల, రామ్మూర్తి, సోమేశ్వరి, ఫీల్డ్ అసిస్టెంట్ శకుంతల, జ్యోతి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామి ఆలయంలో అన్నదానం


అన్నదానం చేపడుతున్న దాతలు


కార్వేటినగరం: కార్వేటినగరంలో ప్రసిద్ధి రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో టీటీడీ ఆలయ అధికారి సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో బెంగళూరుకు చెందిన దాతలు డీ.చక్రవర్తి కుటుంబ సభ్యులు శనివారం శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో అన్నదానం చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం టీటీడీ ఆలయ అధికారి సురేష్‌కుమార్ మాట్లాడుతూ దాతలు ప్రతి వారం ముందుకొచ్చి పేదలకు అన్నదానం చేయడం అభినందనీయమన్నారు. ఇలా ప్రతి భక్తుడు ముందుకొచ్చి వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రతి శుక్ర, శనివారంలోనే కాకుండా దాతల ఇష్టానుసారం రోజూ నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో పాలుపంచుకుని తమ దాతృత్వాన్ని చాటుకోవాలని కోరారు. కార్యక్రమంలో దాత చక్రవర్తి, కుటుంబ సభ్యులు, టీటీడీ సిబ్బంది పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో శని త్రయోదశి పూజలు


ప్రత్యేక హోమాలు నిర్వహిస్తున్న అర్చకులు

గంగాధరనెల్లూరు: మండలంలోని మహాదేవ మంగళం పంచాయతీ సంతాన వేణుగోపాలస్వామి దేవస్థానంలో కొలువైన శనేశ్వర స్వామికి వైభవంగా విశేష పూజలు జరిగాయి. శని త్రయోదశి సందర్భంగా ఆలయంలోని శని భగవానుడికి మూలవిరాట్ విగ్రహానికి విశేష తైలాభిషేకాలు, ప్రత్యేక హోమాలు ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆలయ నిర్వాహకుల ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

పర్యావరణ రక్షణ మన బాధ్యత


ప్రతిభ చూపిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

నగరి: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని మున్సిపల్ పరిధి కొత్తపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం రమేష్ అన్నారు. శనివారం మొక్కల పెంపకంపై ఆయన విద్యార్థులకు ప్రత్యేక డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు లేకుంటే ప్రకృతి విలవిల్లాడి పోతుందన్నారు. అడవులు భూమికి ఊపిరితిత్తులని వాటిని కాపాడుకోవడం మన అందరి బాధ్యతన్నారు. కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ సమన్వయకర్తలు పాల్గొన్నారు.

పకడ్బందీగా 'కోడ్' అమలు

- 16 నుంచి ఎన్నికల నియమావళి
- ఎన్నికల అధికారి ఆర్డీఓ వెంకటరెడ్డి
- నియోజకవర్గ సెక్యూరిటీ అధికారి డీఎస్పీ నరసింహమూర్తి


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ వెంకటరెడ్డి, డీఎస్పీ నరసింహమూర్తి

నగరి : ఈ నెల 16 నుంచి ఎన్నికల ఆదర్శ ప్రవర్తనా నియమావళి అమలవుతుందని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని ఎన్నికల అధికారి ఆర్డీఓ వెంకటరెడ్డి, నియోజకవర్గ సెక్యూరిటీ అధికారి అయిన డీఎస్పీ నరసింహమూర్తి అన్నారు. శనివారం ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆర్డీఓ మాట్లాడుతూ ఎన్నికల ఆదర్శ నియమావళి మేరకు నామినేషన్ వేసే అభ్యర్థి 25 ఏళ్ల వయసు కలిగి ఉండాలన్నారు. నామినేషన్ వేసే అభ్యర్థి ఫారం–2బి సమర్పించాలన్నారు. నాలుగు సెట్ల వరకు నామినేషన్ దాఖలు చేసుకోవచ్చన్నారు. నామినేషన్ వేసే రోజున పోలింగ్ కేంద్రానికి వంద మీటర్ల దూరంలో ర్యాలీలను ఆపేయడం జరుగుతుందన్నారు. ఒక అభ్యర్థికి మూడు వాహనాలను మాత్రమే వందమీటర్ల పరిధి వరకు అనుమతిస్తామని నామినేషన్ దాఖలుకు అభ్యర్థితో పాటు నలుగురురిని మాత్రమే అనుమతిస్తామన్నారు. ఎన్నికల ఏజెంట్‌ని నియమించదలచిన వారు సంబంధిత ఫారం–8తో పాటు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు రెండు సమర్పించాలన్నారు. అభ్యర్థి, ఎన్నికల ఏజెంట్ నమూనా సంతకాలను ఆర్వోకు సమర్పించాలని తెలిపారు. నియోజకవర్గంలోని వడమాలపేటలో 31 పోలింగ్ కేంద్రాలు, పుత్తూరులో 66, నగరిలో 80, నింద్రలో 25, విజయపురంలో 29 పోలింగ్ కేంద్రాలు చొప్పున 231 కేంద్రాలు ఉన్నాయన్నారు. ఏప్రిల్ 14వ తేదీ వరకు కొత్త ఓటరు నమోదు ఫారం–6 స్వీకరిస్తామన్నారు. డీఎస్పీ మాట్లాడుతూ పోలింగ్‌కు కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే పలు మండలాల్లో కవాతు నిర్వహించి హెచ్చరికలు జారీచేయడం జరిగిందన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ప్రశాంత ఎన్నికల నిర్వహణ కోసం సీఏపీఎఫ్ బలగాలను, మైక్రో అబ్జర్వర్, వెబ్ కాస్టింగ్, వీడియోగ్రఫీ ఉంటాయన్నారు. 30 యాక్ట్ అమలులో ఉన్నందున చేపట్టే ప్రతి కార్యక్రమానికి రాజకీయ పార్టీలు 48 గంటలకు మునుపే అనుమతి తీసుకోవాలన్నారు. ఎన్నికల సమావేశం, ర్యాలీలు నిర్వహించే పార్టీలు తప్పనిసరిగా వేదిక, సమయాన్ని, ర్యాలీ జరిపే మార్గం వివరాలను తెలియజేయాలన్నారు. సరిహద్దులో ఇప్పటికే పటిష్టమైన భద్రత ఉందని, ఇతర మార్గాల్లోను ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఏఓ, నగరి, పుత్తూరు, నింద్ర, విజయపురం, వడమాలపేట తహసీల్దార్లు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- రాయలసీమ వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్కే సెల్వమణి


ప్రచారం చేస్తున్న రాయలసీమ వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్కే సెల్వమణి

నగరి : పేదల కోసం పనిచేసే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని మంత్రి ఆర్కేరోజా భర్త, రాయలసీమ వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్కే సెల్వమణి అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు ఎన్‌టీఆర్ నగర్‌లో మేం సిద్ధం.. మా బూత్ సిద్ధం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి చేసిన అభివృద్ధిని ప్రత్యక్షంగా చూపే కరపత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల పార్టీ అధికారంలో ఉంటేనే ఇంత అభివృద్ధి, సంక్షేమం జరిగిందంటే ఇదే పార్టీ అధికారంలో కొనసాగితే ఎంత అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందో ప్రజలు ఆలోచించాలన్నారు. 5 దశాబ్దాలుగా ఏ నాయకుడు పరిష్కరించలేని మురుగు కాలువ సమస్యను మంత్రి ఆర్కేరోజా పరిష్కరించి పక్కాగా మురుగు కాలువలు, కల్వర్టు నిర్మించి సిమెంటు రోడ్లు వేశారన్నారు. ప్రతి ఇంటికీ సంక్షేమం అందించడంలో ప్రత్యేక చొరవ చూపారని తెలిపారు. కోవిడ్ విపత్కర పరిస్థితుల్లో ఏ నేత ప్రజల కోసం రాలేదని మంత్రి ఆర్‌కే రోజా మాత్రమే ప్రాణాలకు తెగించి ప్రజల మధ్యలో ఉంటూ సేవలు అందించారని, ప్రజలు ఈ విషయాన్ని గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. నేతన్నలకు అన్ని విధాలుగా సహకారం అందించామన్నారు. కుతంత్రాలు నిండిన పార్టీ టీడీపీ అన్నారు. వారి బూటకపు హామీలను నమ్మి మోసవద్దన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం, వైస్‌చైర్మన్ బాలన్, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ బాలకృష్ణ, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు బీఆర్వీ అయ్యప్పన్, కౌన్సిలర్లు బీడీ భాస్కర్, డిల్లీ, చిత్ర, మోహన్‌రాజ్, మురుగ, ఇంద్రయ్య, అమర్, నాయకులు ఆనంద్‌కుమార్, ఎల్లప్పరెడ్డి, ప్రకాష్, వేణురెడ్డి, సత్యరాజ్, సుబ్రమణ్యంరెడ్డి, గోవిందరాజ్ రెడ్డి, జానకిరామన్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథి

జగనన్నను ఆశీర్వదించండి


ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి

- ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గ రూపురేఖలు మారుస్తా
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి

వెదురుకుప్పం: పేదల సంక్షేమం..గ్రామాల అభివృద్ధి కావాలంటే మరోసారి జగనన్నను సీఎంను చేసుకోవాలని ఎమ్మెల్యే అభ్యర్థి కే.కృపాలక్ష్మి అన్నారు. శనివారం మండలంలోని పచ్చికాపల్లం గ్రామ సచివాలయ పరిధిలోని ఎర్రగుంటపల్లె, కోణంగిపల్లె, బొమ్మన్‌దొడ్ల, పచ్చికాపల్లం ఎస్సీ కాలనీ, పెద్దపోటుచేను ఆదిఆంధ్రవాడ, గొల్లపల్లె, జీఎం పల్లె, నక్కలాంపల్లె, పెద్దపోటుచేను, చిన్నపోటుచేను, దాసరికాలనీ, కొమరగుంట పంచాయతీలోని గోవిందవారిపల్లెలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం ఓటర్లను ఉద్దేశించి ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి మాట్లాడుతూ పేదలకు సంక్షేమ పథకాలు అందించి సీఎం జగనన్న పేదల గుండెల్లో గూడు కట్టుకున్నారని చెప్పారు. జగనన్న పరిపాలనలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. గర్భం దాల్చినప్పటి నుంచి పండు ముసలి వరకు అందరి బాగోగులను చూస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అని స్పష్టం చేశారు. మీ తలరాతలు మారాలంటే సీఎం జగనన్నకు మరోసారి అవకాశం కల్పించాలన్నారు. గడిచిన 58 ఏళ్లలో సీఎం జగనన్న సారథ్యంలో పేదలకు అందించిన సంక్షేమ పథకాలు గ్రామాల్లో ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించేందుకు చేసిన అభివృద్ధిని గమనించాలన్నారు. పేదల గురించి ఇంతలా ఎవరూ పట్టించుకోలేదని మీరు కూడా మంచి మనస్సుతో మీకు నిస్వార్థంగా ఎవరూ సేవలందించారో గమనించి ఆశీర్వదించాలన్నారు. గంగాధరనెల్లూరు నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తానని ప్రతి ఒక్కరికీ చేదోడు వాదోడుగా ఉంటూ మీకు సేవలందిస్తానన్నారు. దేవుడి స్థానంలో ఉంటూ పేదల గుండెల్లో గూడుకట్టుకున్న సీఎం జగనన్న తనను గంగాధరనెల్లూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా నియమించారని మీ చల్లని దీవెనలు తనపై ఉంచాలని అభ్యర్థించారు.

అడుగడుగునా జననీరాజనం..

పచ్చికాపల్లం పంచాయతీలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మికి అడుగడుగునా జననీరాజనం పలికారు. బొమ్మన్‌దొడ్ల గ్రామంలో మహిళలు పెద్దఎత్తున మంగళ హారతులు, కర్పూర హారతులతో ఘనస్వాగతం పలికారు. యువత డ్యాన్సులతో అదరగొట్టారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగరాణి, జెడ్పీటీసీ సుకుమార్, జెడ్పీటీసీ మాజీ సభ్యులు బండి గోవర్ధన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పద్మనాభరెడ్డి, ఉపాధ్యక్షుడు రామయ్య, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండి హేమసుందర్‌రెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బట్టే సుబ్రమణ్యం, ఏఎంసీ చైర్మన్ మునస్వామి, డైరెక్టర్ సురేష్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ లోకనాథరెడ్డి, ఎంపీటీసీ పుష్ప, కో–ఆప్షన్ సభ్యుడు వెంకటేష్, మాజీ ఎంపీపీ అరుణ, మాజీ మండల అధ్యక్షుడు పేట ధనుంజయరెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ మునికృష్ణారెడ్డి, సర్పంచ్‌లు కుమారి, గోవిందయ్య, ఎంపీటీసీ మాజీ సభ్యులు గురవారెడ్డి, రోశిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు హేమశేఖర్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, గోవిందన్, వైద్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలార్ ప్రకాష్, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు శివాజీ, సీనియర్ నాయకుడు భీమశంకర్‌రెడ్డి, యువత మాజీ మండల అధ్యక్షుడు నరేష్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్లు జగదీశ్‌రెడ్డి, సుమతి, రోశయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు చంద్రారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, ఈశ్వర రెడ్డి, మునిరత్నంరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.


మరోసారి వైఎస్సార్‌సీపీని ఆదరించండి


ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న రామ్‌ప్రసాద్‌రెడ్డి, పార్టీ నాయకులు

- ఎన్నికల ప్రచారంలో రామ్‌ప్రసాద్‌రెడ్డి

పుత్తూరు: రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమం కొనసాగాలంటే అది కేవలం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే సాధ్యమని వైఎస్సార్‌సీపీ నేత వై.రామ్‌ప్రసాద్‌రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం పుత్తూరు రూరల్ మండలం తిరుమలకుప్పం పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి గత ఐదేళ్లుగా జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను, చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ఓటర్లకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల, మత, పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలను అందిస్తున్న ఏకై క ప్రభుత్వ వైఎస్సార్‌సీపీ అని తెలిపారు. గత ఎన్నికల సందర్భంగా జగనన్న విడుదల చేసిన మ్యానిఫెస్టోలోని హామీలను 99 శాతం నెరవేర్చినట్లు చెప్పారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రతి గడపకూ సంక్షేమ పథకాల ద్వారా రూ.లక్షల్లో లబ్ధి చేకూరిందని తెలిపారు. ప్రజలకు వందశాతం సంక్షేమం, అభివృద్ధిని అందించారన్నారు. ఎన్నికల సమయంలో పలు హామీలు గుప్పించే చంద్రబాబు నాయుడు, తర్వాత ప్రజలను మోసం చేయడం ఆయన నైజమన్నారు. సీఎం జగనన్న ఇచ్చిన హామీలనే కాకుండా, చెప్పని కార్యక్రమాలను సైతం చేశారని ఇదీ వైఎస్సార్ కుటుంబ నైజమన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికాభివృద్ధి సాధించాలంటే రాష్ట్రానికి జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి కావాలన్నారు. జగనన్న కోసం జనసైనికురాలిగా పని చేస్తున్న మంత్రి రోజాను నగరి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ మునివేలు, సర్పంచ్ సరస, రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు గోవిందస్వామి, ఎస్సీసెల్ జిల్లా జనరల్ సెక్రటరీ సుదర్శన్, ఏఎంసీ చైర్మన్ భాస్కర్‌యాదవ్, పార్టీ నాయకులు వెంకటేశు, లక్ష్మణమూర్తి, శ్యామ్, రామ్ బత్తయ్య, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పని చేయండి


వనదుర్గాపురం ఆదిఆంధ్రవాడలో ఎన్నికల ప్రచారం చేస్తున్న కార్యకర్తలు

పాలసముద్రం : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రెండోసారి సీఎంగా చూడాలని గ్రామస్థాయి నుంచె పార్టీ బలోపేతాని అందుకు కృషి చేయాలని వైస్ ఎంపీపీ శేఖర్ యాదవ్, మండల కన్వీనర్ తులసి యాదవ్ తెలిపారు. జెడ్పీటీసీ సభ్యుడు అన్బళగన్, శనివారం వనదుర్గాపురం పంచాయతీ ఆదిఆంధ్రవాడలో ఎన్నిల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను సీఎం జగనన్న నెరవేర్చారని తెలిపారు. ప్రస్తుతం అందుతున్న సంక్షేమ పథకాలు అలాగే రావాలంటే వైఎస్సార్‌సీపీని గెలిపించి జగనన్నను మళ్లీ సీఎంను చేసుకుందామని తెలిపారు. మండలంలో ఎన్నడూ లేనివిధంగా డిప్యూటీ సీఎం నారాయణస్వామి చొరవతో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గాలి మహేష్‌బాబు, ఎంపీటీసీ గోవిందరాజు, సుబ్రమణ్యారెడ్డి, భాస్కర్‌రెడ్డి, పోలయ్య, సుందరరాజు, ధనుంజయన్, రవిరెడ్డి, కుట్టి, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

తల్లి హత్య కేసులో నిందితుడి అరెస్టు


పిచ్చాటూరు: పిచ్చాటూరు మండలం అడవికొడియంబేడులో ఈనెల 2న సంచలనం రేపిన టి.రాజమ్మ హత్య కేసులో నిందితుల్లో ఒకడైన ఇళంగోవన్(30)ను అరెస్టు చేసినట్లు సీఐ భాస్కర్ నాయక్ తెలిపారు. శనివారం ఉదయం నిందితుడిని మీడియా ముందు ప్రవేశపెట్టి వివరాలను వెల్లడించారు. రాజమ్మకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. రాజమ్మ భర్త ఆర్ముగం 20 ఏళ్ల కిందట మరణించాడు. పెద్ద కొడుకు మునస్వామిరెడ్డి గత ఏడాది మృతి చెందాడు. రాజమ్మ పేరిట 1.48 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. పెద్ద కుమారుడు మునస్వామి రెడ్డి కొడుకు హరికృష్ణ నాన్నమ్మ రాజమ్మ బాగోగులు చూసుకుంటున్నాడు. ఈ క్రమంలో రాజమ్మ తన పేరిట ఉన్న భూమిలో ఎకరా హరికృష్ణ పేరిట ఈ ఏడాది ఫిబ్రవరి 14న దాన సెటిల్మెంట్ రిజిస్ట్రేషన్ చేయించింది. అప్పటి నుంచి చిన్నకుమారుడు కృష్ణారెడ్డి, అతని భార్య గౌరి, ఇద్దరు కుమారులు ఆస్తిలో వాటా కోసం తరచూ గొడవపడుతూ వచ్చారు. ఆస్తిలో సగం వాటా ఇవ్వకుంటే చంపేస్తామని కృష్ణారెడ్డి ఫోన్ చేసి హరికృష్ణను బెదిరించాడు. దీనిపై హరికృష్ణ, తల్లి దేవిక ఈనెల 2వ తేదీ పిచ్చాటూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆ సమయంలో రాజమ్మ ఇంట్లో ఒంటరిగా ఉండడాన్ని చిన్నకొడుకు కృష్ణారెడ్డి, భార్య గౌరి, కుమారులు పురుషోత్తం, ఇళంగోవన్ చూశారు. అనంతరం ఇళంగోవన్ నాన్నమ్మ గొంతు కోసి హతమార్చినట్లు సీఐ వివరించారు. కేసు విచారణలో భాగంగా నిందితుడు ఇళంగోవన్‌ను నాగలాపురం మండలం బైట కొడియంబేడు వద్ద పట్టుకుని అరెస్టు చేసినట్లు సీఐ వెల్లడించారు. మిగిలిన నిందితులను త్వరలో పట్టుకుంటామని ఆయన తెలిపారు.

పోలీసుల కవాతు


కవాతు నిర్వహిస్తున్న డీఎస్పీ, సీఐ

నగరి : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో బందోబస్తుకు విచ్చేసిన పోలీసు బలగాలను ప్రజలకు చూపుతూ భద్రతపై చేపట్టిన గట్టినిఘాను వివరించే ప్రయత్నంలో భాగంగా డీఎస్పీ నరసింహమూర్తి, సీఐ సురేష్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. శనివారం నగరి పట్టణం, నగరి కాలనీ, నాగలాపురం రోడ్డు ప్రాంతాల్లో ఎన్నికల విధులకు విచ్చేసిన కేంద్ర పోలీసు బలగాలను చూపుతూ కవాతు నిర్వహించారు. ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయాలకు పాల్పడకూడదని ప్రశాంత ఎన్నికలకు సహకరించాలని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు.

ఘనంగా వార్షికోత్సవం


విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంఈఓ ఆంజనేయులు శెట్టి

గంగాధర నెల్లూరు: మండలంలోని అక్కనగారి పల్లె గ్రామం మండల ప్రాథమిక పాఠశాలలో శనివారం వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కె.ఆంజనేయ శెట్టి, హెచ్ఎం గంగాధరం, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు చెన్నకేశవ రెడ్డి, ఉపాధ్యాయులు రెడ్డెమ్మ, వరదా రెడ్డి, సీఆర్‌పీ పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించారు. ప్రతిభ చూపిన పిల్లలకు బహుమతులు ప్రదానం చేశారు.

తిరుపతికి వెళ్లి పింఛన్ పంపిణీ


సుబ్బలక్ష్మమ్మకు పింఛన్ అందిస్తున్న చరణ్

కార్వేటినగరం: కార్వేటినగరం గ్రామానికి చెందిన సుబ్బలక్ష్మమ్మ (89) తిరుపతిలోని కర్ణాలవీధిలో అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నట్లు సమాచారం అందడంతో వెల్ఫేర్ అసిస్టెంట్ చరణ్ తిరుపతికి వెళ్లి వృద్ధాప్య పింఛన్ అందించారు. దీంతో సుబ్బలక్ష్మమ్మ మాట్లాడుతూ తాను ఎక్కడున్నా వెతుక్కుంటూ వచ్చి పింఛన్ అందిస్తున్న నా మనవడు జగన్‌మోహన్ రెడ్డి నా ఆయుష్షు పోసుకుని నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని.. మాలాంటి పేదలకు అండగా నిలవాలని ఆశీర్వచనలు అందించారు.

అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి


అత్తూరులో ఇంటింటి ప్రచారం చేస్తున్న నాయకులు

నింద్ర: రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అందించి వాటిని పూర్తిస్థాయిలో అమలు చేసిన పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని వైఎస్సార్‌సీపీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి శ్యామ్‌లాల్, ఎంపీపీ దీప అన్నారు. శనివారం అత్తూరు పంచాయతీలో మేము సిద్ధం–మా బూత్ సిద్ధం కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన నాయకుడు జగనన్న ఒక్కరే అన్నారు. తిరిగి రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు జరగాలంటే మరోమారు జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని విద్యార్థుల నుంచి వృద్ధుల వరకు సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత జగనన్నదే అన్నారు. నగరి నియోజకవర్గంతో సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే అంతా కలిసి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. నగరిలో రోజమ్మను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శుభ, దుర్గాదేవి, పార్టీ మండల కన్వీనర్ వేణురాజు, ఎంపీటీసీ సభ్యులు విజేష్, కోఆప్షన్ సభ్యుడు అనిల్, మహేష్, నాయకులు వీరయ్య, దామోదరం, సింగిల్‌విండో అధ్యక్షుడు మునికృష్ణ రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ బాబురెడ్డి, రామచంద్రారెడ్డి, దామురెడ్డి, రమేష్, మునిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యలను పరిష్కరించండి


వీఆర్‌కుప్పం సచివాలయంలో తాగునీటి సమస్యపై చర్చిస్తున్న ఎంపీడీఓ

పాలసముద్రం: ప్రస్తుతం ఎండల తీవ్రత ఎక్కువగా ఉందని మండల పరిధిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ రామనాథరెడ్డి తెలిపారు. శనివారం ఆయన వెంగళరాజుకుప్పం సచివాలయంలో సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఎంపీడీఓ రామనాథరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం రోజురోజుకూ ఎండల తీవ్రత పెరిగిపోతోందన్నారు. ముఖ్యంగా తాగునీటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నీటి సమస్య ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా అయినా తాగునీటి సరఫరా చేయాలని చెప్పారు. ఎన్నికల కోడ్ ఉన్నందున ప్రజల నుంచి వచ్చే ఎటువంటి సమస్యలైనా అధికారులే స్పందించి సమస్యలు పరిష్కరించాలన్నారు. ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా ఎటువంటి కార్యక్రమం చేయకూడదని తెలిపారు. కన్నికాపురం దళితవాడలో వారం రోజులుగా తాగునీటికి ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పని గ్రామస్తుల నుంచి ఫిర్యాదు వచ్చిందన్నారు. సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించాయని తెలిపారు. కార్యక్రమంలో మండల విస్తరణాధికారి రమేష్, వీఆర్‌ఓ రమణయ్య, పంచాయతీ కార్యదర్శి ఇందిర, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం


నివాళులు అర్పిస్తున్న కుమారస్వామిరెడ్డి

పుత్తూరు: వైఎస్సార్‌సీపీ కార్యకర్త సూరిచంద్రయ్య పార్టీకి చేసిన సేవలు మరువలేమని వైఎస్సార్‌సీపీ నేత వై.రామ్‌ప్రసాద్‌రెడ్డి అన్నారు. 21 వార్డు చిన్నరాజుకుప్పం ఎస్టీ కాలనీకి చెందిన సూరిచంద్రయ్య మృతి చెందిన విషయం తెలుసుకున్న రామ్‌ప్రసాద్ రెడ్డి గ్రామానికి వెళ్లి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆత్మీయులను కోల్పోయిన వారి కుటుంబాలకు వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ హరి, నాయకులు ఈశ్వరయ్యయాదవ్, జనార్ధన్, దాము, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

జీడీనెల్లూరు పీహెచ్‌సీలో తనిఖీలు


నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్ కమిటీ బృందంతో స్థానిక సిబ్బంది

గంగాధరనెల్లూరు : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్ కమిటీ డాక్టర్లు రాజకుమార్, భవానీ, కుమార్ రెండు రోజులపాటు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోనే డాక్టర్లు, ల్యాబ్‌లు ఇంజెక్షన్లు వేసే గది, ఫార్మసీ గది డెలివరీ గది ఆస్పత్రి చుట్టూ పరిసరాలను కేంద్ర కమిటీ డాక్టర్లు పరిశీలించారు. అనంతరం పలు రికార్డులను తనిఖీ చేసి ఆయా శాఖల ఉద్యోగులను పిలిపించి వారి వద్ద వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేంద్ర కమిటీ డాక్టర్లకు స్థానిక డాక్టర్లు శాలువాలతో ఘన సన్మానం చేశారు. కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖ క్వాలిటీ మేనేజర్ దివ్య పండిట్ పీహెచ్‌సీ డాక్టరులో దుర్గాదేవి, ప్రవీణ్, సీహెచ్‌ఓ శ్రీనివాసులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.